# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**మంగళవారం, మార్చి 22, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 5**

**శక సంవత్సరం – 1933, చైత్రం – 1**

## TUESDAY, THE 22nd MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—IV No. - 5**

**1- Chaitra, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవై మూడవ రోజు)**

**మంగళవారం, మార్చి 22, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)
3. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు
4. ప్రభుత్వ తీర్మానాలు
   1) ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక
   2) అంచనాల సమితి సభ్యుల ఎన్నిక
   3) ప్రభుత్వరంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక
5. ప్రకటన
6. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
7. 2011-2012 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)

   గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
8. కోత తీర్మానాలు (అనుబంధం - 2)
9. సభా కార్యక్రమం

   వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
10. ప్రభుత్వ ప్రకటన

    ఐ.టి. మరియు సెజ్‌లకు భూకేటాయింపుల గురించి


---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## మంగళవారం, మార్చి 22, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: Good Morning.

(సభ ప్రారంభం కాగానే ట్రెజరీ బెంచ్ వైపు నుంచి కొందరు తెలంగాణ కాంగ్రెస్ సభ్యులు సర్వ శ్రీ టి. రాజయ్య, ఆత్రం సక్కు, ఎ. ప్రవీణ్ రెడ్డి వారి స్థానాల్లో నుంచి ముందుకు వచ్చి "జై తెలంగాణ, జై జై తెలంగాణ", "Jai Telangana" "Jai Jai Telangana" "We want Telangana" అని అంటూ నినాదాలు చేశారు).

(అదే సమయంలో తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు, సర్వ శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గాలి ముద్దు కృష్ణమ నాయుడు, దేవినేని ఉమా మహేశ్వర రావు, శ్రీమతి కె. లలితకుమారి తదితరులు వారి స్థానాల నుంచి ముందుకు వచ్చి "జె.ఎల్.సి.ని వేయాలి, మొత్తం భూ కేటాయింపులపై శాసన సభ కమిటీ వేయాలి, భూ సేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జె.ఎల్.సి. వేయాలి " అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ సభకు ఆటంకం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: Please go back to your seats. (repeatedly).

(అంతరాయం)

Let me complete this. I am in receipt of Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to discuss on the fast undertaken to solve the problems of Daliths and Girijans is DISALLOWED.

2. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need for release of scholarships, fee reimbursement and mess charges to the SC., ST., BC., EBC., and Minorities students is DISALLOWED.

3. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to discuss on the fast undertaken to solve the problems of Daliths and Girijans is also DISALLOWED.

All the Adjournment Motions are disallowed.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి (మిర్యాలగూడ) (మైక్ లేకుండా): సార్, దళిత, గిరిజన ఆవాసాల్లో మౌలిక సదుపాయాల  అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. దానిపై సమగ్రమైన చర్చను శాసన సభలో చేపడితే బాగుంటుందని మేము మా పార్టీ తరపున మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వారి కోర్కెలు కూడా న్యాయ సమ్మతమైనవే. వారికి కనీస సౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి ప్రభుత్వం దానిపై సానుకూలంగా స్పందించవలసిందిగా కూడా కోరుతున్నాం. దానిపై సమగ్ర చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాం.  ఆ సమస్యలపై ప్రభుత్వం ఏ విధంగా స్పందించాలనుకుంటుంది, ఏమేమి చేయదలచింది. వివరంగా చెప్పాల్సి ఉంది.

(సభ్యులు, శ్రీ జూలకంటి రంగా రెడ్డి " గిరిజన, దళిత ఆవాసాల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక పథకాన్ని రూపొందించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డు చేతబూని తన స్థానం వదలి పోడియంలోకి వెళ్లారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రంగా రెడ్డి గారు, నిన్న మీరు లేవనెత్తిన ప్రధాన అంశంతో  ఇదే సబ్జెక్టుపైన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ప్రభుత్వం దానిపైన స్పందించింది.  సానుకూలంగానే స్పందించారు. Yes. We leave it at that. Please sit down.

(INTERRUPTIONS)

No. Same subject.  I have already given you an opportunity yesterday.  I have given an opportunity yesterday. You have discussed that.

(అంతరాయం)

( భారతీయ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, శ్రీ కె. సాంబశివరావు తన స్థానాన్ని వదలి ముందుకు వచ్చి, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వం సానుకూలంగా గిరిజన, దళిత సమస్యలపై స్పందించాలని, వారి కోరికలు న్యాయపరమైనవని, కాబట్టి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి మీరందరు మీ స్థానాల్లో కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారికి మాట్లాండేందుకు అవకాశం ఇస్తాను. రంగా రెడ్డి గారు దయచేసి మీ స్థానానికి  వెళ్లి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

(పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు తిరిగి వారి, వారి స్థానాల్లో ఆశీనులైనారు).

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, గత ఐదారు రోజులుగా శాసన సభ సజావుగా జరగడం లేదు. అజెండా ప్రకారం అనుకున్న బిజినెస్ కూడా రోజు జరగడం లేదు. సి.పి.ఎం. పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ  బి.వి. రాఘవులు గారు కూడా గత ఆరు రోజులుగా నిరవధిక  నిరాహారదీక్షలో ఉన్నారు. వారి డిమాండ్స్‌ను చూసినట్లైతే, సామాన్య ప్రజానీకం సమస్యలపైన, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర పేద వారి కోసం, వాళ్లకు ఇంటి స్థలాలు గానీ, త్రాగునీటి సమస్యలు గానీ తదితర వాటిపై ప్రభుత్వంపైన పోరాటం చేస్తున్నారు.

ప్రభుత్వం వాటిపై పాజిటివ్‌గా స్పందించాల్సి ఉంది. మేము కూడా జె.ఎల్.సి.ని వేయమని కోరాం. ప్రభుత్వం కూడా చాలా స్పష్టంగా ఉంది. ఎక్కడ అవకతవకలు జరిగినా సరే, సమీక్షలు చేస్తామని ప్రభుత్వం కూడా ఇప్పటికే చెప్పింది. జె.ఎల్.సి. వేస్తే, ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఎక్కడ అవకతవకలు జరిగి ఉంటే, వాటిపైన చర్యలను ప్రభుత్వం తీసుకోవచ్చు. అంతే గాకుండా, జె.ఎల్.సి.ని వేసినట్లైతే, అధికార పక్షానికి చెందిన వారే అందులో మెజారిటీ సభ్యులుగా ఉంటారు. ఛైర్మన్‌గా కూడా అధికార పక్షానికి చెందిన వారే ఉంటారు. కాబట్టి మీకు కూడా ఇబ్బంది ఉండదు. ఎక్కడెక్కడ అన్యాయం జరిగిందో  అవకతవకలు జరిగాయో, మిస్‌యూజ్ అయిందో అవన్నీ కూడా మీ దృష్టికి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పాజిటివ్‌గా జె.ఎల్.సి.ని యాక్సెప్ట్ చేసి అదే విధంగా శ్రీ రాఘవులు గారి ఇష్యూ పైన  కూడా స్టేట్‌మెంట్‌ను ప్రభుత్వం ఇచ్చినట్లైతే, హౌస్ సజావుగా జరుగుతుంది. దయచేసి కన్సిడర్ చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:  మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ డి. శ్రీధర్ బాబు  (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి) :  అధ్యక్షా, దళితులు, గిరిజనుల ఇష్యూస్‌పై  ఈ రోజు చర్చించడానికి గవర్నమెంట్ తయారుగా ఉంది. ఎందుకంటే ఈ రోజున వెల్ఫేర్ డిమాండ్‌పై కూడా సభలో చర్చ ఉంది. చర్చలో కూడా ప్రధానమైన అంశాన్ని వారెవరైతే లేవనెత్తదలిచారో తప్పకుండా దానిపై చర్చించడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా రాఘవులు గారి దీక్ష సందర్భంగా వచ్చిన ఆరోగ్య సమస్య వల్లనే వారి దీక్షను భగ్నం చేసి వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వారిని తరలించడం జరిగింది. పెద్దలు, శ్రీ చంద్రబాబు నాయుడు గారు కూడా ఇప్పుడే చెప్పారు, ఏమిటంటే, వెల్ఫేర్ డిమాండ్ మీద ప్రత్యేకించి దళితులు, గిరిజనుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు చెప్పారు.

( శ్రీ జూలకంటి రంగా రెడ్డి, శ్రీ కె. సాంబశివరావు  చేత సభకు అంతరాయం).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కాదండి. ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ఆ అంశం చర్చకు వచ్చినప్పుడు మాట్లాడండి. అవకాశాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ప్రభుత్వం రెడీగా ఉంది. మీరు సమయాన్ని కేటాయిస్తే, తప్పకుండా డిమాండ్ పైన చర్చిద్దాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలండి.  తప్పకుండా మీరు పద్దుల్లో మాట్లాడేటప్పుడు మీకు కేటాయించిన సమయంలో మీ అభిప్రాయాలపై ఇదే అంశంపైన  మాట్లాడండి.

( శ్రీ కె. సాంబశివ రావు (మైక్ లేకుండా): రాఘవులు గారి దగ్గరకు ప్రభుత్వం తరపున దూతలను పంపి వారి దీక్షపై స్పందించమని చెప్పమనండి.  అసలు సభలో చర్చనే జరగడం లేదు. ప్రభుత్వమేమో చర్చ జరిగిందని అంటున్నది. వారి సమస్యలపై మాట్లాడడమే లేదు,  అది వాస్తవం కాదు)

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, రాఘవులు గారి ఆరోగ్య దృష్ట్యా వారిని ఆసుపత్రికి తరలించి వైద్యం చేయడం జరిగింది. రెండవది సహచర మంత్రి వర్గ సోదరులు కూడా వారి వద్దకు వెళ్లి వారికి ఉన్న సమస్యల విషయంలో ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను, ఇంత వరకు దళితులు, గిరిజనుల కొరకు ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను గురించి వారికి తెలియజేయడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం బాధ్యతాయుతంగానే వారి వద్దకు మంత్రి వర్గ సహచరులను పంపి వారిని కోరడం కూడా జరిగింది. ఆ విషయంలో ప్రభుత్వం స్పందించడం లేదని వారనడం భావ్యం కాదు. ఈ రోజున కూడా సభ్యులు, శ్రీ కె. సాంబశివ రావు గారికి మీ ద్వారా చెబుతున్నదేమిటంటే, డిమాండ్స్ చర్చకు రావాలి, ఆ పద్దుల ద్వారా సభలో చర్చ జరగాలి, మీరు లేవనెత్తే అంశాలపై కూడా తప్పకుండా చర్చించుకుందాం, ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా సహకరిస్తామని చెబుతున్నారు. కాబట్టి డిమాండ్స్‌ను చర్చకు అందులో అన్నింటి పైన చర్చించుకోవచ్చు. తప్పకుండా మీరు వేరే ఇతర ఫార్మ్‌లో అడ్మిట్ చేస్తే, ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉంది. మీరు సమయాన్ని కేటాయింపు చేస్తే, ఖచ్చితంగా దానిపైన చర్చించుకుందామని మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

( శ్రీ జూలకంటి రంగా రెడ్డి, శ్రీ కె. సాంబశివ రావు గారు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కల్గించ సాగారు).

MR. DEPUTY SPEAKER: Please don't use this as a Platform where you come and talk with the Treasury Benches. దయచేసి అలా చేయకండి. Please don't do that. Give it to me in a different form.

( శ్రీ జూలకంటి రంగా రెడ్డి, శ్రీ కె. సాంబశివ రావు గారు తమ డిమాండ్స్ పైన ప్రభుత్వంతో స్పష్టమైన ప్రకటన చేస్తే బాగుంటుందని, ముఖ్యమంత్రి గారిని కూడా సభకు పిలిపించమని, వారితో ప్రకటన చేయిస్తే ప్రజలకు ఒక మంచి భావం వెళ్తుంది అని గౌరవ ఉప సభాపతి గారిని కోరారు).

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అవునండి. సంబంధిత మంత్రి గారు ఆ విషయాలపై మాట్లాడ తారు. ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే ఉంటారు. అప్పుడు స్పందిస్తారు. Let us go into the Debate. తప్పకుండా మీరు డిమాండ్స్ సమయంలో మాట్లాడండి. This is unfair. This is not proper. Let us leave it at that.

(అంతరాయం)

Let us leave it at that. Please co-operate. They are willing to co-operate. మీరు కూడా కో ఆపరేట్ చేయండి.

శ్రీ కె. సాంబశివ రావు (కొత్తగూడెం): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సమస్య కాబట్టి మేము డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం దానిపై స్పందించాలి.

ఉ.9.10

MR.DEPUTY SPEAKER: I am thinking they will cooperate. మీరు కూడా కోఆపరేట్ చేస్తే we will go into the Business of the House. తప్పకుండా we will take up Demands immediately. అప్పుడు మీరు మాట్లాడండి. మీకే ముందు అవకాశం ఇస్తాను.

శ్రీ కె.సాంబశివ రావు (పోడియం వద్ద నిలబడి) : డిమాండ్స్‌లో మాట్లాడటానికి అవకాశం రావడం లేదు సార్. మరలా డిమాండ్స్ అంటే జెఎల్‌సీతో ఈ ఇష్యూ పక్క దారి పడుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అందరూ కోఆపరేట్ చేస్తే వేరే ఇష్యూ రాదు కదా! You come in the right form. Then I can ask the Government to immediately reply on that particular issue. సభలో మీరు పద్దుల పైన మాట్లాడటానికి అవకాశం ఉంది. దాంట్లో మీరు మాట్లాడండి. సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ కె.సాంబశివరావు : మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. ఈ తీర్మానానికి అర్జెన్సీ ఉంది కాబట్టి అవసరమైతే హౌస్ ప్రొసీడింగ్స్‌ను సస్పెండ్ చేసి టేకప్ చేయాలనే నిబంధనకు అనుగుణంగా మేము వాయిదా తీర్మానం ఇచ్చాం. దీని మీద ప్రభుత్వాన్ని ఆదేశించండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (పోడియం వద్ద నిలబడి) : మేము దళితుల కోసం ఫలానా పని చేయబోతున్నాం అని ఈ సభలో చెబితే ఈ సభకు హుందాతనం, ప్రభుత్వానికి కూడా హుందాతనం ఉంటుంది.

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి) : అధ్యక్షా, పెద్దలు రాఘవులు గారు సిపిఎమ్ పార్టీ తరఫున నిరాహార దీక్ష చేయడానికంటే ముందుగానే ముఖ్యమంత్రి గారిని, నన్ను కూడా కలవడం జరిగింది. ఎస్సీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన అంశాల మీద మెమొరాండం కూడా ఇవ్వడం జరిగింది. వారి బృందం వచ్చి కలిసినప్పుడు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను పూర్తిగా వారికి ఆకళింపు అయ్యే విధంగా విన్నవించడం జరిగింది. ఈ రోజు కూడా సభకు హామీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఏవైతే సభ్యులు ప్లకార్డులు పట్టుకున్నారో ఆ అంశాలకు సంబంధించి గానీ, రాఘవులు గారు కోరుతున్న అంశాలన్నింటికీ సంబంధించి పూర్తిగా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఏదైతే అపెక్స్ బాడీ గానీ, నోడల్ ఏజెన్సీ గానీ....... ఎస్సీ, ఎస్టీకి సంబంధించిన నోడల్ ఏజెన్సీకి మా శాఖ తరఫున నేను ఛైర్మన్‌గా ఉన్నాను. ఎస్టీకి సంబంధించి బాలరాజు గారు నోడల్ ఏజెన్సీకి ఛైర్మన్‌గా ఉన్నారు. అందుచేత దానికి సంబంధించిన వివరాలు కావాలంటే చెప్పదలచుకున్నాం. వారిని ఒకటే కోరదలచుకున్నాం. ముఖ్యమంత్రి గారు అపెక్స్ బాడీతో ఒక సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 25వ తారీఖున చీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఆయా శాఖల్లో లోటుపాట్లను సరిచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పని చేస్తుంది. అదేకాకుండా గత నెల 28వ తారీఖున నేను, ఎస్టీ వెల్ఫేర్ మంత్రి బాలరాజు గారు కూడా నోడల్ ఏజెన్సీ కార్యక్రమాలను, విధులను చర్చించడం జరిగింది. దాంట్లో ఉన్న తప్పులను సరి చేసుకుని నెక్స్ట్ మీటింగ్‌కు కరెక్ట్‌గా రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఫైనాన్స్ శాఖతో కోఆర్డినేషన్ కొరకు చీఫ్ సెక్రటరీ గారితో 25 వ తారీఖున సమావేశం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అపెక్స్ బాడీలో కొన్ని నిర్ణయాలు చేయబోతున్నాం.

MR.DEPUTY SPEAKER: For that meeting you call all the Hon'ble Member.

శ్రీ పితాని సత్యనారాయణ : తప్పకుండా పిలుస్తాం. రాఘవులు గారిని ఈ సభ ద్వారా కోరేదేమంటే ఆయన ఏ సమస్యల పైన దీక్ష చేస్తున్నారో ఆ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకుంది. ఏవైతే సమస్యల గురించి సభ్యులు మాట్లాడాలనుకుంటున్నారో ప్రభుత్వం వారితో మాట్లాడి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాఘవులు గారిని దీక్ష విరమించ వలసిందిగా కోరుతున్నాం.

MR.DEPUTY SPEAKER: That is a very appropriate appeal made by the Government. 25 వ తేదీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి మిమ్మల్ని కూడా పిలవమని కోరాను. ఆ సమావేశంలో you can discuss and point out any lapses in the programme.

శ్రీ కె.సాంబశివరావు : పంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పడుతున్నాయి. ఇప్పుడు సభ కూడా పక్కదారి పడుతున్నది. ముఖ్యమంత్రి గారితో ప్రకటన చేయించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : డిమాండ్స్‌లో మీరు చర్చించండి. సభా సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ కె.సాంబశివరావు : సార్, డైవర్ట్ అయిన నిధులను తిరిగి వాళ్లకు ఖర్చు పెట్టే విధంగా భవిష్యత్తులో డైవర్షన్ లేకుండా ఉండే విధంగా ముఖ్యమంత్రి గారితో ప్రకటన చేయించి నోడల్ ఏజెన్సీకి చట్ట భద్రత కల్పిస్తే దీనికి ఒక పర్పస్ ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఈ అంశాలన్నీ 25వ తేదీన జరగబోయే మంత్రి గారు పిలిచిన మీటింగులో చర్చించండి.

శ్రీ పితాని సత్యనారాయణ : అధ్యక్షా, వారు ఏదైతే సమస్యలు చెబుతున్నారో ప్రభుత్వం నిర్వహిస్తున్న నోడల్ ఏజెన్సీ గురించి వారు స్పందించడం పట్ల అభినందిస్తున్నాను. రాఘవులు గారు గుర్తు చేస్తే తప్ప మేము పట్టించుకోవడం కాదు. నోడల్ ఏజెన్సీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేసింది, ఈ ప్రభుత్వం చేస్తున్నది. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు దాని మీద పూర్తి బాధ్యతతో ఉన్నారు. అందుచేత వారు చెబితే గానీ మేము చేయడం లేదని చెప్పడం మంచిది కాదు. ప్రతిపక్ష పార్టీగా మీరు ఎస్సీ, ఎస్టీల మీద ఏదైతే ప్రేమను ఒలకబోస్తున్నారో..... మేము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమర్థించండి. అంతే గానీ ఈ కార్యక్రమం మీది మీరు చెబితేనే మాకు గుర్తు వచ్చింది అనే ఆలోచన కరెక్ట్ కాదు. రాఘవులు గారిని దీక్ష విరమించమని మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ కె.సాంబశివరావు : మీరు బాగా చేస్తే ఈ తిప్పలెందుకు? మీరు ఏమీ చేయలేక పోతున్నారు కాబట్టే కదా! సార్, ముఖ్యమంత్రి గారిని పిలిపించండి.

MR.DEPUTY SPEAKER: Sambasiva Rao garu, he has once again reiterated to you. మీ ఇష్యూస్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ మీరు వ్యక్తపరచండి.

శ్రీ జూలకంటి రంగారెడి : సార్, ఈ ఉద్యమం రెండు మాసాల నుండి జరుగుతున్నది. ప్రభుత్వం నుంచి సంబంధిత మంత్రి గారు సభలో సమాధానం చెబితే గౌరవంగా ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : గవర్నమెంటు నుంచి సంబంధిత మంత్రి గారు మాట్లాడారు. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రి గారు కూడా మాట్లాడారు. How many times the Government appeal to you?

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాలు శాఖ మంత్రి): అధ్యక్షా, మనం వార్షిక బడ్జెట్ సమావేశాలు నడుపుతున్నాం. ఈ సమావేశాల్లో ఈ వర్గాలకు సంబంధించిన సమస్యలు చెప్పాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని వారు చేస్తున్న ప్రయత్నం తప్పనిసరిగా ఆహ్వానించదగింది. రాఘవులు గారు నిరాహార దీక్ష చేస్తూ అక్కడ శిబిరంలో కూర్చున్నా లేదా వారి అంశాన్ని ఇక్కడ సభలో మీరు మనందరి దృష్టికి తీసుకు రావాలని చేస్తున్న ప్రయత్నాన్ని మేము కాదనడం లేదు. ఒకసారి మీరు (పోడియం వద్దనున్న సభ్యులతో) ఈరోజు పోస్టైన ఎజెండాను చూడండి. ఇందులో మీరు ఏ అంశం గురించి అడుగుతున్నారో ఎజెండాలో మొదటి అంశంగా ఉంది. ప్రశ్నోత్తరాల సమయం అయిపోయిన వెంటనే ఈ అంశాన్ని టేకప్ చేయండి. అప్పుడు ఈ విషయాలన్నీ చెప్పండని అంటున్నాను. లాస్ట్ ఇయర్ జరిగిన ఖర్చు గురించి మేము జవాబు చెబుతాం. కొత్త సంవత్సరంలో తీసుకోవలసిన చర్యల గురించి సూచనలివ్వండి. నేను చెప్పేది వినండి. మీకు మాట్లాడటానికి స్కోప్ ఉంది. మీరు స్పీకర్ గారికి విజ్ఞప్తి చేయవలసిన అవసరం లేదు. ఆ అంశం ఎజెండాలో ఉంది. మీరు కోరింది పోస్ట్ అయి ఉంది.

శ్రీ కె.సాంబశివరావు : ఎజెండా ప్రకారం సభ నడుస్తున్నదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి ఇప్పుడు సభను నడవనీయండి. ఆ అంశం అందరికీ ప్రాధాన్యత కలిగింది కాబట్టి సభను నడిపించడానికి అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదనను సభ గుర్తించింది. స్పీకర్ గారు గుర్తించారు. ప్రభుత్వం గుర్తించింది. ఎజెండాలో ఉన్న అంశం కూడా అదే. మీరు చర్చించాలన్న మీ అభిప్రాయం కార్యరూపం దాల్చడానికి ఇంతకంటే అవసరం లేదు.

(పోడియం వద్దనున్న సభ్యులు శ్రీ కె.సాంబశివరావు, శ్రీ జూలకంటి రంగారెడ్డి లచే
సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: We will leave it at that.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ప్రశ్నోత్తరాల సమయం అయిపోగానే చర్చించమని అంటున్నాను. మీరు దళితులు, ఇతరులకు సంబంధించిన వెల్ఫేర్ యాక్టివిటీ మొత్తం ........

శ్రీ జూలకంటి రంగారెడ్డి : మేము ఇచ్చిన పాయింట్లు ఉన్నాయి. ఏమేమి చేయాలనుకున్నారో చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఆ విషయాల గురించే మీరు అడగండి. సంబంధిత మంత్రులు మీకు ప్రభుత్వం తరపున జవాబు చెబుతారు.

MR.DEPUTY SPEAKER: Ranga Reddy garu, please go back to your seat. I request both the Members. Please go back to your seats.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : రెండు కోట్ల మంది పేద ప్రజలకు సంబంధించిన సమస్య పట్ల మీరు సానుకూలంగా స్పందించక పోతే ఎట్లా? ఎందుకు మీరు మొండి పట్టుదలగా ఉంటున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రంగారెడ్డి గారూ అందరూ మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు కాబట్టి సభను నడుపుకుందాం. మీరు లేవనెత్తిన అంశాలపైన చర్చించండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : గౌరవ ముఖ్యమంత్రి గారిని సభలోకి పిలిచి వారితో మేము ఫలానా పని చేయబోతున్నాం అని ప్రకటన ఇప్పించండి.

ఉ.9.20

శ్రీ ధర్మాన ప్రసాదరావు : వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పూర్తిగా ఆ వర్గాల ప్రయోజనాలకు చాలా ప్రాధాన్యతనిస్తోంది. ఇప్పటికే మీరు అజండాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చేసిన అంశం చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వారు లేవనెత్తిన అంశాల మీద ప్రభుత్వ అభిప్రాయాలను చెప్పడానికి సంబంధిత మంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. వారేమైనా సూచనలిస్తే తీసుకోవడానికి, ఆల్‌రెడీ అమలు జరుగుతున్న కార్యక్రమాలకు ఎంత మొత్తం ఖర్చు చేయడం జరిగిందో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వారు ఏ అంశాలైతే అడగదల్చుకున్నారో, ఏ సూచనలైతే ప్రభుత్వానికి చేయదల్చుకున్నారో వాటన్నింటికీ ప్లాట్‌ఫార్మ్ సిద్ధంగా ఉంది, మేము సిద్ధంగా ఉన్నాము. మీరు ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని అడగాల్సిన అవసరం లేదు. ఆల్‌రెడీ మీరు అజెండాలో పోస్ట్ చేశారు గనుక డిస్కస్ చేయమనండి మేము రెడీగా ఉన్నాము సమాధానమిస్తాం.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : ఈ అంశం మీద చర్చకు అనుమతివ్వండి సార్, మేము మాట్లాడతాం. ఏ డిమాండు చర్చకు రాదాయే.. ఈ డిమాండు రాదు, వేరే డిమాండ్స్ కూడా చర్చకు రావడం లేదు. డిమాండ్స్ ఏమైనా చర్చకు వస్తున్నాయా సార్?

శ్రీ కె. సాంబశివరావు : 50 సంవత్సరాల నుండి ఇదే కథను నడిపిస్తున్నారు. సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాము ఇప్పుడైనా సరే, చట్ట ప్రకారం నోడల్ ఏజన్సీకి పూర్తి స్థాయి అధికారాలను కల్పిస్తూ ప్రకటన చేయించండి. ఇట్లా విడివిడిగా మాట్లాడటం వల్ల ఊరికే ఓదార్పు మాటల వలన ఉపయోగం ఉండదు.

MR.DEPUTY SPEAKER: Please come to my Chambers.

House is adjourned for 15 minutes.

(The House then adjourned at 09.23 AM)

ఉ.11-00

**(THE HOUSE REASSEMBLED AT 11-06 AM with HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)**

* * *

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

MR. DEPUTY SPEAKER: All Questions deemed to have been answered.

MR. DEPUTY SPEAKER: All Papers deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1) A copy of the 35th Annual Report of the Sponge Iron India Limited for the year 2009-2010, as required under Section 619 (2) of the Companies Act, 1956.

## ప్రభుత్వ తీర్మానాలు

### 1) ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక

MINISTER FOR LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU) (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

1) " That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2011-2012, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

## 2) అంచనాల సమితి సభ్యుల ఎన్నిక

2) " That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2011-2012, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

## 3) ప్రభుత్వరంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక

3) " That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2011-2012, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. "

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

1) "That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2011-2012, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

2) " That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2011-2012, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly."

3) " That the Members of this House do proceed to elect 15 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2011-2012, in the manner required under Rule

255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. "

(Pause)

The motion was adopted and the House did proceed to elect 15 Members each, from among its Members as Members on Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2011-2012, as per the Rules of Procedures and Conduct of Business of AP Legislative Assembly.

## ప్రకటన

In accordance with the rules made for conducting elections to the Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2011-2012, according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme.

| | | |
|---|---|---|
| 1) Last date for filing of nominations | : | 25-03-2011 |
| 2) Scrtunizing of Nominations | : | 26-03-2011 |
| 3) Last date for the withdrawal of candidatures | : | 28-03-2011 |
| 4) Date of Poll (if necessary), would be held | : | in between 9-00 AM to 4-00 PM on 29-03-2011 |

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(కొందరు టి.డి.పి సభ్యులు " **భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం JLC వేయాలి**" అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని పోడియం దగ్గరికి వెళ్లి)

(JLC వేయాలనే నినాదాలు చేయసాగారు)

(సభ్యులు శ్రీ జి. మల్లేష్ "**యస్.సి, యస్.టి సబ్ ప్లాన్ నోడల్ ఏజెన్సీ ద్వారా అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి**" అని రాసి ఉన్న ప్లకార్డును పట్టుకుని పోడియం దగ్గరికి వచ్చారు)

(కొందరు టి.డి.పి సభ్యులు మరియు శ్రీ జి. మల్లేష్, JLC వేయాలనే నినాదాలు కొనసాగించారు)

MR. DEPUTY SPEAKER: Please go back to your seats.

(Interruptions continued)

ఉ.11.10

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నుండి ముందుకు వచ్చి 'జెఎల్‌సి వేయాలి' అంటూ పదేపదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. అదే సందర్భంలో సీపీఐ, సీపీఎం పార్టీలకు సంబంధించిన సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మరియు జి. మల్లేష్ గార్లు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నిలబడి నిరసన వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రంగారెడ్డి గారూ.. దయచేసి కూర్చోండి. ఫ్లోర్ లీడర్స్ దయచేసి వెల్‌లోకి రాకండి. దయచేసి, మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. You can go into the Demands now and also ask the Hon'ble Minister to respond.

(ఈ సందర్భంలో జెఎల్‌సి వేయాలంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు పదేపదే నినాదాలు కొనసాగించారు. శ్రీ జి.మల్లేష్ తమ స్థానానికి తిరిగి వెళ్లగా, శ్రీ జూలకంటి రంగారెడ్డి ప్రధాన ప్రతిపక్ష సభ్యుల స్థానాల వద్ద నిలబడి తమ నిరసన వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మంత్రి గారు మీకు సమాధానం చెబుతారు. Please go back to your seats.

(నినాదాల కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: Minister for Social Welfare...

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా ఏదైతే..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దయచేసి కూర్చోండి. Please sit down. (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి)

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) (మైక్ లేకుండా)ః మీరు కూర్చోమంటున్నారు సార్. మేము నిలబడి వుండగానే మంత్రులు డిమాండ్స్ ఇంట్రడ్యూస్ చేసుకున్నారు సార్.

శ్రీ పితాని సత్యనారాయణః ఈ రోజు కమ్యూనిస్టు పార్టీకి చెందిన శాసన సభ్యులు గాని, ఫ్లోర్ లీడర్లు గాని, అలాగే రాఘవుల గారి నిరాహారదీక్ష సందర్భంగా గాని ఏదైతే షెడ్యూల్డు క్యాస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించిన సమస్యల మీద, ఈ రోజు ఏవైతే వారి యొక్క ఆలోచనలు వున్నాయో వాటికి మేము వ్యతిరేకం కాదు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డు క్యాస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించినంత వరకు, వారి సంక్షేమానికి సంబంధించినంత వరకు షెడ్యూల్డు క్యాస్ట్ సబ్‌ప్లాన్‌ని అమలుచేయడం కోసం ప్రభుత్వం కట్టుబడి వుంది. ఈ రాష్ట్రంలో 1971 నుండి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నప్పటికీ కూడా, మొట్టమొదటగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి, ఆ విధంగా వేగవంతం చేసే ప్రక్రియలో పారదర్శకత వుండాలనే ఆలోచనతో 2007 లోనే సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా షెడ్యూల్డు క్యాస్ట్స్‌కు సంబంధించి ఒక నోడల్ ఏజెన్సీని, అలాగే షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించి మరొక నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసి ఆయా శాఖల మంత్రులను వాటికి అధ్యక్షులుగా పెట్టి కమిటీని ఏర్పాటు చేశారు. దాని మీద పర్యవేక్షణ జరుగుతోంది. అలాగే, 2007 లో అపెక్స్ కమిటీ అనే ఒక కమిటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండగానే ఈ సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసి, ప్రతి ఆరు నెలలకు ఒక పర్యాయం ఈ కార్యక్రమం జరగడానికి, అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి నోడల్ ఏజెన్సీ సమీక్ష జరగడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి వుందనే విషయాన్ని కూడా మరొక్కసారి చెప్పదలుచుకున్నాను.

ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అత్యధికంగా ఈ చట్ట సభలో 36 మంది ఎస్సీ శాసన సభ్యులున్నారు, 12 మంది ఎస్టీ శాసన సభ్యులు వున్నారు. వారు కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద అనేకసార్లు ఒత్తిడి తీసుకురావడం కూడా జరుగుతోంది. ఈ కమిటీని ఇంకా పారదర్శకంగా చేయాలి. ఈ శాఖకు సంబంధించి సమాజంలో అట్టడుగున వున్న వారిని ఆదుకోవాలనే ఆలోచనతో మా శాసన సభ్యులు గాని, మా ముఖ్యమంత్రి గారు గాని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనే ఆలోచనతో వున్నారు. ఆ విధంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. క్రిందటి నెలలో కూడా ఈ కార్యక్రమం... ఈ రోజు రాఘవులు గారి ధర్నా వుందని కాదు. ఈ ప్రభుత్వం ప్రతి నెలకి, రెండు నెలలకి ఒక పర్యాయం ఈ కార్యక్రమాన్ని చేస్తున్నా కూడా, ఎక్కడోఅక్కడ వున్న జాప్యాన్ని తొలగించడం కోసం ఈ నెల 25 వ తారీకున చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన అధికారులు పర్యవేక్షించడం జరుగుతుంది. త్వరలోనే అపెక్స్ బాడీతో సమావేశమవ్వడానికి ముఖ్యమంత్రి గారు ఆలోచన చేస్తున్నారు. అదేకాకుండా, మొన్న కూడా రచ్చబండ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు ప్రారంభించి, ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అక్కడున్న సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేయాలని, రచ్చబండ కార్యక్రమం ద్వారా సమాజంలో అట్టడుగున వున్న షెడ్యూల్డు క్యాస్టు, షెడ్యూల్డు తెగల వారున్నారో, వారి సమస్యలను పరిష్కారం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాలను చేపడుతున్నారు.

షెడ్యూల్డు క్యాస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు సంబంధించిన సబ్‌ప్లాన్ సంబంధిత నిధులు ఏవైతే దారిమళ్లాయని, సరైన రీతిలో ఖర్చు చేయలేదనే సమస్య ఏదైతే వుందో ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి ఈ బాడీ మరొక్కసారి వేగవంతంగా పనిచేస్తుందని వారికి ఈ సభ ద్వారా హామీయిస్తున్నాం. ఆ కార్యక్రమం మాత్రమే కాకుండా, ఈనాడు నోడల్ ఏజెన్సీ పర్యవేక్షణ కార్యక్రమాలను కూడా వేగవంతం చేస్తున్నాం. తప్పకుండా వారిని.. ప్రత్యేకించి రాఘవులు గారిని కోరేదొక్కటే. ఏదైతే మీరు షెడ్యూల్డు క్యాస్టు, షెడ్యూల్డు

ట్రైబల్స్‌కు సంబంధించిన సమస్యల మీద పోరాడుతున్నారో, దానికి ప్రభుత్వం కట్టుబడి వుంది అనే విషయాన్ని కూడా మరొక్కసారి మనవి చేస్తూ, వారు దీక్షను విరమించవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చిత్తశుద్ధికి ఎక్కడా కూడా లోటు రాదని హామీయిస్తున్నాం. ఈ సభలో వారికి సంబంధించిన సామాజిక అభివృద్ధికి ప్రత్యేకంగా ఈ ప్రభుత్వం కట్టుబడి వుందనే విషయాన్ని కూడా చెప్పదలుచుకున్నాం.

( శ్రీ పితాని సత్యనారాయణ ప్రసంగం కొనసాగుతున్నంతసేపు తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తమ, తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎస్.. గౌరవ ముఖ్యమంత్రి గారు..

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి) : మీరు దయచేసి కూర్చోండి. దీని తరువాత, we will now take up Statement on lands ... ఇది అయిపోయిన తరువాత, we will take up other things.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

దయచేసి కూర్చోండి. ఇప్పటికే సమయం చాలా కోల్పోయాము. ఇది అయిపోయిన తరువాత, may be it will take 3 to 4 minutes. దయచేసి, ఒక్కనిమిషం... 3, 4 నిమిషాల్లో అయిపోతుంది. దాని తరువాత మినిస్టర్ గారిని స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పడం జరుగుతుంది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి) : ప్లీజ్ కోపరేట్.. (ప్రధాన ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి)

MR.DEPUTY SPEAKER: Please advise your members, it is an issue pertaining to the whole House. After the Statement is delivered, I will give everybody an opportunity to speak on the issue.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): కోఆపరేట్ చేస్తామండి. వారిని చెప్పమనండి, దానికి మేమేమీ అభ్యంతరం చెప్పడం లేదు కదా! ఆయనేదో మామీదే చెప్పేస్తే ఎట్లా? 5 రోజుల నుండి మేము నిరసన వ్యక్తం చేస్తుంటే, నోరు విప్పలేదాయన! ఇవాళేదో మమ్మల్ని అడ్డంపెట్టుకుని.. ఆయనకు ఇష్టం లేకపోతే మాట్లాడనని చెప్పమనండి సార్. మా మీద చెబితే ఎట్లా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) : అధ్యక్షా, నాకు మైకివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మాట్లాడుతున్నారండీ. ముఖ్యమంత్రి గారు మాట్లాడటానికే లేచారు. ఇంటర్వీన్ అవ్వడానికే లేచారు. He has requested you to co-operate. ముద్దుకృష్ణమ నాయుడు గారూ ప్లీజ్ సిట్ డౌన్. కూర్చోండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ఒక్కసారి మైకివ్వండి. సీఎం గారికి మీ ద్వారా రిపోర్ట్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అదేంటండీ. దాని ప్రాధాన్యతను బట్టి ముఖ్యమంత్రి గారు రెస్పాండ్ అవుతామన్నారు. మీరు కోపరేట్ చేస్తే ఇంకా చక్కగా మనం సభను నడుపుకోవచ్చు కదా!

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః రెండు నిమిషాలు మైకిస్తే ఏమౌతుంది సార్?

MR.DEPUTY SPEAKER: I will certainly give you an opportunity later.

శ్రీ డి. నరేంద్రకుమార్ః ముఖ్యమంత్రి గారు మా మీద చెబితే ఎట్లా సార్? ఆయనకి ఇష్టం లేకపోతే మెదలకుండా కూర్చోమనండి ఆయన్ని. అంతేగానీ, మా మీద చెబితే ఎట్లా సార్ ఆయన?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సీఎం గారు మాట్లాడటం లేదు. మా రిక్వెస్టు వినాలి.

MR.DEPUTY SPEAKER: Everyone is cooperating. ముద్దుకృష్ణమ నాయుడు గారూ.. మీరు కూర్చోండి. ప్లీజ్ సిట్ డౌన్. Everyone is cooperating. Please sit down.

శ్రీ డి. నరేంద్రకుమార్ః 5 రోజులయ్యింది సార్. ముఖ్యమంత్రి గారు నోరు విప్పకుండా కూర్చుని వుంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కూర్చోండి. Please sit down.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు ఒకరు మాట్లాడకుండా కూర్చోవయ్యా.. అని అన్నారు)

MR.DEPUTY SPEAKER: Let's avoid any conversation.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ, తమ స్థానాలకు తిరిగి వెళ్లారు)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, రాఘవులు గారు ఏదైతే నిరాహారదీక్ష చేస్తున్నారో, దానికి సంబంధించి చాలా డిమాండ్స్ ఇచ్చారు. వాటికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే చేస్తున్నది గాని, లేకపోతే పూర్తి చేసే దానికిగాని చర్యలు తీసుకుంటోంది. ఒక ప్రధాన అంశం గుర్తుపెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీ, లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి వుంది. మేం పూర్తిగా వారిని నిర్లక్ష్యం చేసేది గాని, లేకపోతే వారి అభివృద్ధికి పూర్తిగా తోడ్పాటుగా వుండటం గాని, దానికి వ్యతిరేకంగా చేసేందుకు గాని ఈ ప్రభుత్వం...

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః లెక్చర్లు కాదు, ఏం చేశారో చెప్పండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః సమాజంలో అట్టడుగున వున్న ఎస్సీ, ఎస్టీలకు గౌరవంగాని, లేక వారికి ఆత్మాభిమానం గాని, వారి చదువులకు గాని, వారి ఉద్యోగానికి గాని, రాజకీయంగా వారు ముందుకు వచ్చేందుకు గాని ప్రయత్నం చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వమే.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మేము దానికి పూర్తిగా కమిటెడ్‌గా వున్నాం. ఎస్సీ, ఎస్టీలు అంటేనే ఎవ్వరైనా కూడా అటు రాజకీయాల్లో గాని, లేక బయటగాని కాంగ్రెస్ పార్టీ కుటుంబంతో సంబంధమున్న వారని స్పష్టంగా చెప్పడం జరుగుతుంది.

ఉ.11.20

వాటిల్లో ప్రధాన అంశాలు ఏమున్నాయో పరిశీలించాలి. నోడల్ ఏజెన్సీలు, అపెక్స్ కంపెనీలకి సంబంధించి సరైన క్రమంలో నడపడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత మేధావులు, రిటైర్డ్ అధికారులు, ప్రొఫెసర్లు అందరూ రిప్రజెంట్ చేసారు. వారు ఇచ్చిన సూచనలను స్టడీ చేయమని చెప్పడం జరిగింది. ఒకటి, రెండు రోజులలో చీఫ్ సెక్రటరి గారు సమావేశం ఏర్పాటు చేసిన తరువాత నోడల్ ఏజెన్సీల ఫంక్షనింగ్‌లో లొసుగులను తీసి సక్రమమైన మార్గంలో పని చేయడానికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది. మేము ఎవరి వద్దా పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. ఎస్‌సి., ఎస్‌టిల అభివృద్ధి గురించి స్పష్టంగా కమిటెడ్‌గా ఉన్నాము. వారికి సంబంధించిన కార్యక్రమాలు ముఖ్యంగా పేదవర్గాలకు అందే విధంగా, వారికి మేలు చేసే విధంగా ప్రభుత్వ పాలసీ ప్రకారంగా ముందుకు పోతున్నాము.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. గత ఐదారు సంవత్సరాల్లో 7 లక్షల ఎకరాలలో ఎస్‌సి,ఎస్‌టిలకు ఈ రాష్ట్రంలో భూమిని పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా ట్రైబల్ ఏరియాలో వారికి 12 లక్షల ఎకరాలలో భూమిని పంపిణీ చేయడం జరిగింది. 14 లక్షల ఎకరాలు RoFR Act ప్రకారంగా అటవీ ప్రాంతంలో పంపిణీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఎస్‌సి., ఎస్‌టి.,లకు మేలు చేయడానికి ప్రభుత్వం ఉంది. ఎస్.సి., కమీషన్, మహిళా కమీషన్ అంశాల గురించి చెప్పారు. అవన్నీ త్వరగా వేయడం జరుగుతుంది. ఎటువంటి ఇబ్బంది లేదు. ఎస్.సిలకు సంబంధించిన భూమి అభివృద్ధికి ఇందిరప్రభ కార్యక్రమం ద్వారా 3,60,000 ఎకరాలకు రూ.418 కోట్లు పెట్టాము. అది కాకుండా, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం క్రింద 25 లక్షల ఎకరాలకు రూ. 9,000 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాల్లో ఎస్‌సి.,ఎస్‌టి.లకు సంబంధించిన భూములను అభివృద్ధి చేయడానికి రూ.9,000 కోట్లను తీసుకోవడం జరుగుతుంది. ఇవేకాకుండా, కౌలుదారు చట్టానికి సంబంధించి త్వరలో ఈ శాసనసభ సమావేశాల్లోనే సదరు బిల్లును పాస్ చేయడానికిగాను అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. న్యాయపరంగా అన్నీ అయ్యాయి. క్యాబినెట్‌లో పెట్టి శాసన సభలో ఈ సమావేశంలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

ప్రత్యేకంగా, ఏవయితే కార్యక్రమాలు జరుగుతున్నాయో వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి ఎవరికి అర్హత ఉందో ఆ ఎస్.సి, ఎస్.టిలకు ఆ పథకాలు చేరే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాఘవులుగారు నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు, వారు ఆ నిరాహారదీక్షను విరమించుకోవలసిందిగా అప్పీల్ చేస్తున్నాను.

ప్రభుత్వం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి దశలో కొనసాగిస్తోంది. వాటిన్నింటిని సమగ్రమైన పద్ధతిలో ఎస్సీ., ఎస్టీలకు చేర్చడానికిగాను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రభుత్వం ఉంది. ఆ కార్యక్రమాల్లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండదు. ఎవరు మంచి సూచనలు ఇచ్చినా వాటిని తీసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR.DEPUTY SPEAKER: Please observe some restraint. Now please take your seats. Yes Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రెగ్యులర్‌గా జరిగే పనులు కూడా జరగలేదని 50 నిర్దిష్టమైన డిమాండ్స్ పెట్టుకొని రాఘవులుగారు ఆరు రోజుల నుండి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎస్సీ.,ఎస్టీ., కమీషన్‌ని తెచ్చాము. ఆ కమీషన్‌కి ఛైర్మన్‌ని వేయడానికి వీరికి సమయం దొరకడం లేదు. మహిళా కమీషన్‌కి ఛైర్‌పర్సన్‌ని వేయడానికి వీరికి సమయం దొరకడం లేదు. ముఖ్యమంత్రి గారు వచ్చి నాలుగు నెలలే అయింది కాబట్టి వారిని మేము తప్పు పట్టడం లేదు. కాంగ్రెస్ పార్టీని మొత్తం సమర్థించే పరిస్థితికి వారు వచ్చారు. ముఖ్యమంత్రి గారు చెప్పింది వినడానికి ఉన్నామా? వారు నేర్పించవలసిన అవసరం లేదు. మేము ఎవరి దగ్గరా నేర్చుకోవలసిన అవసరం లేదు. ఎవరి దగ్గరా నేర్చుకోవలసిన పని లేదు. వారు ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి వారికి బాధ్యత ఉంది. అకౌంటబిలిటీ ఉంది. వారు ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఒక్క నిమిషం వినండి. The appeal was made by the Chief Minister on the request made by the Communist Parties requesting Mr.Raghavulu to withdraw his fast. వారందరూ కలిసి ముఖ్యమంత్రి గారిని అప్పీల్ చేయమని కోరారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడారు? ఎవరి దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన పని లేదని అన్నారు. వారు చేసేది చేసుకోవచ్చు. రాఘవులు గారికి అప్పీల్ చేస్తే, మేము కూడా అప్పీల్ చేస్తాము. కానీ సభలో మాట్లాడే విషయం అది కాదు. ఎవరి దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదని అన్నారు. ఆ విధంగా ఎవరూ మాట్లాడలేదు. ఎందుకు అలా మాట్లాడారు? వారు బ్రహ్మాండంగా చేసినట్లు చెప్పారు. క్రిందటి 7 సంవత్సరాల కాలంలో ఎస్సీ., ఎస్టీ, సబ్ ప్లాన్‌కి ఎంత ఖర్చు పెట్టారనేది ఐడియా ఉందా? ఇదే సభలో ఎన్నో సార్లు చర్చకు వచ్చింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఎస్టీ., ఫైనాన్స్ కార్పొరేషన్ చేతిలో ఒక్క పైసా కూడా లేదు. బాక్సైట్ విషయంలో గిరిజన హక్కులను పూర్తిగా కాలరాసే విధంగా త్రవ్వకాలు జరుగుతున్నాయి. ఇవన్నీ పెట్టుకొని మేము ఎస్సీ.,ఎస్టీలకు అన్నీ చేస్తున్నామనీ, వారి కోసమే పుట్టామని మాట్లాడడం సరికాదు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ని ఏ విధంగా తయారు చేసారంటే, ఈ డబ్బులను పులివెందులకు డైవర్ట్ చేసుకొన్న రికార్డ్స్ ఉన్నాయి. ఆ విషయాలను గుర్తుపెట్టుకోవాలి.

( అంతరాయం )

MR.DEPUTY SPEAKER: Please make an appeal to Mr.Raghavalu. We will go on to other parties.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రాఘవులు గారు ఆరు రోజుల నుండి నిరవధిక నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు. ఎస్సి.,ఎస్టిల కోసం ఎటువంటి కార్యక్రమాలు జరగడం లేదు. అవసరమయితే పూర్తిగా చర్చించుకోవలసిన అవసరం ఉంది. ఎస్సి., ఫైనాన్స్ కార్పోరేషన్ జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. అది ఒక్కసారి సమీక్షించాలి. ఎస్సి, ఎస్టిలకు న్యాయం చేసే విధంగా చూడాలి. వసతి గృహాల్లో భయంకర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఎస్సి.,ఎస్టి సబ్ ప్లాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసారు. పూర్తిగా ఆ ఫండ్స్ని డైవర్ట్ చేసారు. కేంద్రం నుండి వచ్చే నిధులను వినియోగించుకునే పరిస్థితి లేదు.

( అంతరాయం )

వారు అప్పీల్ చేస్తే మేము కూడా అప్పీల్ చేసేవారము. వారు సబ్జెక్ట్లోకి వెళితే మేము కూడా సబ్జెక్ట్ని చెప్పే అవకాశం ఉంటుంది. వారు అప్పీల్ మాత్రమే చేసి ఉంటే, నేను కూడా అప్పీల్ చేసి కూర్చునేవాడిని. ముఖ్యమంత్రిగా ఉండేవారు రాజకీయం చేస్తే, అవతల వారు రాజకీయ పాఠాలు నేర్చుకోవడానికి సిద్ధంగా లేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఆ విషయాలన్నీ చర్చించుకోవచ్చు. స్పెసిఫిక్గా సిపిఐ., సిపిఐ(ఎం) వారు అడిగారు. దానికి ముఖ్యమంత్రిగారు స్పందించారు. వారు అప్పీల్ చేసారు. మీరు కూడా అప్పీల్ చేయండి.

( అంతరాయం )

ఉ.11.30

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : వాస్తవాలు చెప్పాలి కదా. 'మేం చాలా బ్రహ్మాండంగా చేశాం, ఏ ఎస్.సి., కి ప్రాబ్లమే లేదు, వారంతా ఆనందంగా ఉన్నారు, ఎస్.సి.ల జీవితాలను స్వర్గ-మయం చేశాం' అని మీరు చెపుతున్నారు. అది కాదని మేం చెపుతున్నాం.

(అంతరాయం)

ఈ డిమాండ్స్లో చూస్తే, 'ఇందిరమ్మ ఇళ్లు' కార్యక్రమాంలో ఎస్.సి. ఎస్.టి. లకు 20 వేల రూపాయలను ఇస్తామని అన్నారు. అది కూడా ఇవ్వలేదు. జి.ఓ.నెం.166, 1348 ప్రకారం పెండింగ్లో ఉన్న పేద, మధ్య తరగతి కుటుంబాల వారి ఇళ్ల స్థలాలన్నీ రెగ్యులరైజ్ చేయాలని అడిగారు. అది చేయాలి. ఎస్.సి.లకు సంబంధించిన రేషన్ కార్డులను పెద్ద ఎత్తున రిమూవ్ చేశారు. 31 లక్షల ధరఖాస్తులు వచ్చాయి. వాటన్నిటినీ ఇవ్వాలని కూడా వారు కోరారు. గిరిజన తండాలను 'పంచాయితీ'లుగా రికగ్నైజ్ చేయాలని కూడా వారు రిక్వెస్ట్ చేయడం జరిగింది. 'సింగిల్ బల్బ్' కార్యక్రమం ద్వారా ఎస్.సి.లకు కనెక్షన్ ఇస్తే, వాటన్నిటినీ డిస్ కనెక్ట్ చేశారు. గ్రామ గ్రామాలన్నింటిలో డిస్కనెక్ట్ చేశారు. పూర్తిగా కరెంట్ లేని పరిస్థితులు గిరిజన, ఎస్.సి. కాలనీల్లో

వచ్చాయి. ఇద్దరు, ముగ్గురు మంత్రులను రాఘవులు గారి వద్దకు పంపించండి. రాఘవులు గారు చేస్తున్న డిమాండ్స్ విషయంలో ఒక నిర్దిష్టమైన హామీని ఇచ్చి, వారి నిరవధిక నిరాహార దీక్షను విరమింపజేయాలని కోరుతున్నాను. అలా చేస్తారని కూడా ఆశిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మల్లేష్ గారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒక్క నిమిషం. నేను రాఘవులు గార్ని కోరేదేమంటే, వారు నిర్దిష్టమైన 50 డిమాండ్స్‌ని పెట్టారు. ప్రభుత్వం తరఫున కొంత మంది వారి వద్దకు నిన్న వెళ్లారు. కానీ అక్కడ నిర్దిష్టంగా వారితో మీరేమీ చెప్పలేదు. అందుకనే ఆయన నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. ఆయనతోబాటు మరో ముగ్గురు కూడా దీక్ష చేస్తున్నారు. ఈ డిమాండ్స్ విషయంలో ఏ విధంగా పోరాడాలో పోరాడుదాం. ఆరోగ్య రీత్యా వారు దీక్ష విరమించుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని కోరేదేమంటే, మీరు కూడా ఒక టీమ్‌ని పంపించండి. మంత్రులను పంపించండి. మీరు ఒక హామీ ఇచ్చి వెంటనే వారి దీక్షను విరమింపజేస్తే బాగుంటుంది. వారి ఆరోగ్యరీత్యా వెంటనే యాక్షన్ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్ : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 63 సంవత్సరాలకు పైబడినా, ఇంకా దళితులకు సంబంధించిన సమస్యలపై ఉద్యమాలు , పోరాటాలు చేసి చట్ట సభల్లో వారికి భద్రత కల్పించాలనేటటువంటి విషయాన్ని మాట్లాడ్డం దురదృష్టకరం. 1980 ఆ ప్రాంతంలో, దేశ రాజకీయాల్లో దళితులు కాంగ్రెస్‌కు వ్యతిరేకమౌతున్న సందర్భంలో వారిని బుజ్జగించాలనే ఉద్దేశ్యంతో, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో బలమైన ఒత్తిడి చేసిన సందర్భంగానే ఎస్.సి. సబ్ ప్లాన్, యాక్షన్ ప్లాన్ అన్నది వచ్చింది. ఆనాటి నుండి ఇది అమలైన దాఖలాలు లేవు. జనాభా ప్రాతిపదికపై చేయాలని చాలా స్పష్టంగా ఉంది. వాటికి సంబంధించిన కాపీలు తమరి వద్ద ఉన్నాయి. 1980వ సంవత్సరంలో చేసిన చట్టంలో చాలా గ్యారెంటీ ఉంది. బడ్జెట్‌లో నిధులేవైతే కేటాయిస్తున్నామో, ఆ రేషియో ప్రకారం, జనాభా ప్రాతిపదికపైన ఆ నిధులను వారి కోసం ఖర్చు చేయాల్సి ఉంది. కానీ ఆ రకంగా జరగడం లేదు. ఈ విషయంలో కొంత వత్తిడి వచ్చిన తరువాత...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు ఇక్కడ ఒప్పుకొన్నదేంటి? మీరు సబ్జక్ట్‌లోకి లోతుగా వెళితే, ప్రభుత్వం నుండి మళ్లీ ...

శ్రీ జి. మల్లేష్: మన దగ్గర ఆందోళన జరిగింది. మహారాష్ట్ర వెళ్లి ఎంక్వైరీ చేసి రమ్మన్నారు. మహారాష్ట్ర కి వెళ్లి వచ్చి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. తదుపరి, నోడల్ వ్యవస్థను వేశారు. తమ ద్వారా ముఖ్యమంత్రి గార్కి మనవి చేసేదేమంటే, చట్టబద్ధత అనేది నోడల్ వ్యవస్థకు లేదు. కేవలం చెప్పుకోడానికి మాత్రమే అది పనిచేస్తున్నది. జనాభా ప్రాతిపదికపై తప్పకుండా ఆ నిధులను ఖర్చు చేసే విధంగా చూడాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నిరాహార దీక్ష గురించి మీరేమి చెప్పడం లేదా?

శ్రీ జి. మల్లేష్: ఈ రోజు ప్రభుత్వం భూములను పంచిన మాట నిజమే. ముఖ్యమంత్రి గారు చెప్పిన దాంట్లో సత్యం ఉంది. దళితుల కోసం ఇచ్చిన భూములు నేడు అన్యాక్రాంతమైపోయాయి. పేర్లు మాత్రం దళితులవి ఉన్నాయే కానీ, కబ్జాలో వేరే వారు ఉన్నారు. అనేక పర్యాయాలు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పట్టించుకొన్న పాపాన పోలేదు. వాటిని తిరిగి రాబట్టాల్సిన అవసరం ఉంది. అటవీ హక్కుల చట్టం పోరాటం తరువాతే వచ్చింది. ఈ చట్టం ద్వారా 14 లక్షల ఎకరాలు పంచామని అంటున్నారు. అది 20 శాతం కూడా కాదు. ఇంకా పంచాల్సింది చాలా ఉంది. ఈ రోజు ధరలు పెరుగుతున్నాయి. మనం ఇచ్చే మెస్ ఛార్జీలు విద్యార్థులకు సరిపోవడం లేదు. పప్పులో పప్పు ఉండడంలేదు, కేవలం పసుపు నీరే ఇచ్చే పరిస్థితి ఉంది. ఇటువంటి సమస్యలు ఉన్నాయి. చట్టబద్ధత ఉండాలి. ఇళ్లు, దళితుల సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు వీటన్నిటినీ చూడాల్సిన అవసరం ఉంది. వీటన్నిటి విషయంలో చట్టబద్ధత కల్పించడానికి ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ భూములకు సంబంధించిన సమస్యపై 'జె.ఎల్.సి.' వేయాలని శాసన సభలో ప్రధానమైన అంశంగా గత నాలుగైదు రోజులుగా ఆందోళన జరుగుతోంది. ఈ రోజు దళిత, గిరిజన సమస్యలపై 'రాఘవులు' గారు మరికొంత మంది నాయకులు నిరాహారదీక్ష చేస్తున్నారు. నేడు పెద్దఎత్తున ర్యాలీ కూడా జరుగుతోంది. ఈ సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, మీ విజ్ఞప్తిపై గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షం వైపు నుండి ముఖ్యమైన సమస్య విషయంలో వారు పట్టుబడుతున్నప్పటికీ కూడా, ఈ సమస్య యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని, ఈ సవస్య పై చర్చించాలని నిర్ణయించి, అంగీకరించి మాట్లాడినందుకు ముఖ్యంగా అధికార పక్షానికి, ప్రతిపక్షానికి ముందుగా మా వైపు నుండి నేను అభినందిస్తున్నాను. దళితుల సమస్యలపైన, గిరిజనుల సమస్యలపైనా మొదటి నుండి మా ప్రభుత్వం, మా పార్టీ ఎనలేని సేవ చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి గారు చెప్పుకొన్నారు. చెప్పడం తప్పు కాదు. దళిత, గిరిజనుల విషయంలో ప్రభుత్వాలు ప్రణాళికా బద్ధంగా, చిత్తశుద్ధితో వారి సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం పని చేసినట్లైతే, ఈ 63 సంవత్సరాలుగా వారి సమస్యలు ఏనాడో పరిష్కారమయ్యేవి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఎక్కువ కాలం కేంద్ర, రాష్ట్రాల్లో పరిపాలన చేసింది కాంగ్రెస్ పార్టీనే. మీరు ప్రణాళికా బద్ధంగా వారి సంక్షేమం కోసం పనిచేస్తే, ఈ పాటికి మీ ముందు పెట్టిన సమస్యలన్నీ ఉండేవి కావు. అప్పుడే పరిష్కారమయ్యేవి. పనులు చేయడం లేదు. కేవలం మాటలే చెపుతున్నారు. 50 డిమాండ్స్ ప్రభుత్వం ముందు పెట్టాం. వీటిలో స్పెసిఫిక్‌గా ముఖ్యమైన డిమాండ్స్ కొన్ని ఉన్నాయి. వాటి విషయంలో ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించాలి. దళిత వాడల్లో, గిరిజన తండాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేకమైన కమిటీ వేయడమా? లేక ఏమి చేయాలా అన్నది ఆలోచించాలి. ఎస్.సి. ఎస్.టి.లకు కేటాయిస్తున్న బడ్జెట్‌ని ప్రతి సంవత్సరం వేరే అవసరాలకు 50 శాతం వాడుతున్నారు. ఈ డబ్బు ఏదైతే కేటాయిస్తున్నామో దాన్ని నోడల్ ఏజన్సీద్వారా, సబ్ ప్లాన్ ద్వారా వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని చెపుతున్నాం. ఇటువంటి ముఖ్యమైన సమస్యలపైన ముఖ్యమంత్రి గారు స్పెసిఫిక్‌గా సభలో హామీ ఇచ్చి, ప్రకటించాలని కోరుతున్నాను. మిగతా సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెపితే బాగుంటుంది. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, చాలా జనరల్‌గా, ఇప్పటి వరకు ఏమి చేశారో చెప్పారు. స్పెసిఫిక్‌గా కొన్ని ముఖ్యమైన సమస్యలపై వారు తెలియజేస్తే బాగుంటుందని కోరుతున్నాను. రాఘవులు గారి ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. వారి డిమాండ్స్ విషయంలో పట్టుదలకు పోవాల్సిన పని లేదు. దళిత, గిరిజనులైన రెండు కోట్ల పది లక్షల మంది సమస్య ఇది. ముఖ్యమంత్రి గారు ఏమి చెపుతారా అని వారు ఎదురు చూస్తున్నారు. ఈ

వర్గాల గురించి చేయాల్సిన బాధ్యత మీ పైన ఉంది. వారు చెప్పిన డిమాండ్స్ కొన్నింటిపైనైనా స్పెసిఫిక్‌గా చేయబోతున్నామని ప్రకటించాలని కోరుతున్నాను. ఆ విధంగా మంచి చేస్తే బాగుంటుందని ఆ రకమైన మెసేజ్ ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.11.40

డా. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ముందుగా ప్రభుత్వ పక్షాన ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని భేషజాలకు పోకుండా మంచి మనసుతో ఈ వేళ సభలో అప్పీలు చేసినందుకు, ప్రకటన చేసినందుకు అభినందిస్తున్నాను. సభలో వున్న అన్ని పార్టీలూ అధికార పార్టీ కావచ్చు , ప్రధాన ప్రతిపక్షం కావచ్చు, ఇతర పార్టీలు కావచ్చు ఈ రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నూటికి నూరుపాళ్లూ కట్టుబడి వున్నాయి.

ఈ నేపథ్యంలో పెద్దలు రాఘవులు గారిని మిగతా పెద్దలు వెళ్లి పరామర్శించినట్లుగా నేను కూడా వెళ్లి వారిని పరామర్శించాను. నేను వారిని కోరేదేమంటే, యిది అందరి సమస్యగా భావించి , శాసన సభలో గాని, బయట గాని అంతా ఉమ్మడిగా గొంతు విప్పుదాము. దయచేసి మీ ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని నిరాహార దీక్షను విరమించవలసిందిగా కోరాము. వెంటనే ప్రభుత్వం యిచ్చిన మాట మేరకు దీక్ష విరమించవలసిందిగా కోరుతున్నాం అధ్యక్షా.

అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం యివ్వండి. సభలో ఎలాగూ మామూలుగా చర్చలు జరగడం లేదు. కనీసం సుహృద్భావ వాతావరణంతో కనీసం ఒక రెండు నిమిషాలైనా కీలకమైన అంశాల గురించి మాట్లాడుకుంటే...... ఈ బడ్జెట్‌లో ఒక్క చర్చ కూడా జరగకుండా ముగుస్తున్నది. సార్, నేను అప్పీలుకు సంబంధించే మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా నేను కోరేదేమంటే, నిజంగా అందరికీ కూడా దళితులకు, పేద, బలహీన వర్గాల వారికి మేలు చేయాలని కోరిక వుంది. అందులో నాకు ఏ మాత్రం సందేహం లేదు. కాని , సేవ చేయాలన్న సంకల్పం వేరు, ఆచరణ, ఫలితాలు వేరు అధ్యక్షా. ఇందాక పెద్దలు మల్లేష్ గారు అన్నట్లుగా 60 ఏళ్లపాటు యిన్ని ప్రయత్నాలు చేసినా ఎందుకని యిప్పటివరకూ కూడా దళితులు, నిరుపేదలు, గిరిజనుల పరిస్థితి యింకా మారకుండా వుందని మనం ఒకసారి ఆత్మశోధన చేసుకోవాల్సి వుంది.

అధ్యక్షా, ఈ రోజు మనం చూస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యాలపైనే అంటే ఈ రెండు రంగాలపైనే అత్యధికమైన దృష్టిని పెట్టింది. బడ్జెటును పెట్టింది. కాని మనం బడ్జెటులో ఎన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టినప్పటికీ కూడా అధ్వాన్నంగా వున్నది ఈ రెండు రంగాలే అధ్యక్షా. మన రాష్ట్రంలో దళిత పిల్లలు వెళుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో 30 శాతం మంది పిల్లలకు 7వ తరగతి చదువుతున్న వారికి చదవడం రాదు. ఒక్క పేరా చదవడం రాదు. 70 శాతం మంది దళిత పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న వారికి ఒక్క లెక్క చేయడం రాదు. ఇవన్నీ ప్రభుత్వ గణాంకాలే నేను చెబుతున్నాను అధ్యక్షా. 365 రోజులను 7 తో భాగించి సంవత్సరానికి ఎన్ని వారాలో చెప్పమంటే ఆ లెక్క కూడా వారు చేయలేరు. ఆ విధమైన పరిస్థితి ఈ రోజు వుంది. తెలివి తేటలు లేక కాదు. తల్లిదండ్రులు పట్టించుకోకపోవడ వల్ల కాదు. పేదరికం వల్ల గవర్నమెంటు స్కూలుకు వెళ్లి చదువుకునే పిల్లల పరిస్థితిని కల్పించింది ఈ వ్యవస్థ.

మరో విషయం ఏమంటే, మనం ఎన్ని డబ్బులిచ్చినట్లు కనిపించినా సరే పేదరికం పోవాలంటే, నైపుణ్యం కావాలి, ఉపాధి కావాలి. ఇవి అంటే నైపుణ్యం, ఉపాధి లేక లక్షలాది దళిత బిడ్డలు, బలహీన వర్గాల పిల్లలు, ఆదివాసి పిల్లలు ఆక్రోశిస్తున్నారు. ఉపాధికోసం పెద్ద ఎత్తున పథకాల్ని, కార్యక్రమాల్ని పెట్టండి. పది లక్షల మంది పిల్లలకు ప్రతి సంవత్సరం ఉపాధి కల్పించండి. మనం వేల కోట్ల రూపాయలను ఖర్చు చూపెడుతున్నాం. గ్రామంలో మనం పెడుతున్న అత్యధికమైన డబ్బు సారా షాపుకు వెడుతున్నది. ఈ విషయం సభలో మనం దరికీ తెలుసు. ఇది వాస్తవం. మనం ఎన్ని విధాల మాట్లాడుకుంటున్నా సరే, అధికార పార్టీ సభ్యులకూ అందరికీ వాస్తవమేమిటో అందరికీ తెలుసు. ఎంత పెద్ద ఎత్తున మీరు మహాత్మా గాంధీ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్టు కింద యిచ్చే డబ్బు కావచ్చు, ఇతర పథకాల డబ్బు కావచ్చు. అత్యధికంగా డబ్బు పెట్టి ప్రక్కనే సారా షాపు పెట్టి దానిలో అతనిచేత త్రాగించేసి , మత్తులో జోగే విధంగా చేసి ఓటు బ్యాంకుగా మారిస్తే యిక మార్పు ఎలా వస్తుంది అధ్యక్షా?

చివరగా నేను అడిగేది , నిజంగా దళితులకు, బలహీన వర్గాల వారికి , ఆదివాసీలకు అధికారం కట్టబెట్టాలంటే మనం వారికి సంబంధించిన విషయాలను ప్రస్తావించాల్సిందే. రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్సు యిస్తూ స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకున్నాం. కాని ఉత్సవ విగ్రహాలను చేసుకున్నాం. నిజంగా ఈ ప్రభుత్వానికి,ఈ సభకు దళితులకు, బలహీన వర్గాలకు, ఆదివాసీలకు, మహిళలకు అధికారం కట్టబెట్టాలని వుంటే స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలి, వాటిని బలోపేతం చేయాలి. ఎక్కడైనా తప్పు చేస్తే అక్కడ వారి భరతం పట్టే ఏర్పాటు చేయాలి. ఈ రోజు మనం ఓట్లను డబ్బులతో కొనేసి స్థానిక ప్రభుత్వం వచ్చే ఏర్పాటు చేస్తున్నాం తప్ప , వచ్చినా వారికి ఏ అధికారం లేకుండా, ఏ బాధ్యతా లేకుండా చేస్తున్నాం. అలా చేయడం ఎందుకండీ? కాబట్టి మనకు మనసులో సంకల్పం వుంటే చాలదు. నిజంగా, నిజాయతీగా ఫలితాలు అందాలి. పేదరికం పోవాలి, వివక్షలు పోవాలి. పుట్టుకతో ఏ బిడ్డా కూడా ఫలానా కులంలో, కుటుంబంలో పుట్టాను కాబట్టి నేను పేదరికంలో వున్నానని కన్నీళ్లు కార్చే వ్యవస్థ లేకుండా వుండాలంటే మౌలికంగా మనలో కొన్ని మార్పులు రావాల్సివుంది.

ఈ ప్రజాస్వామ్యంలో ఉద్యమాలకు సంబంధించిన విషయమై మాట్లాడాల్సివస్తే, పెద్దలు రాఘవులు గారి ఉద్యమ సంకల్పానికి మేం పూర్తిగా మద్దతు ఇస్తున్నాం. కాని ఈ సభ ద్వారా వారికి ఒక మనవి చేయదలచుకున్నాను. ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారా , సహేతుకమైన విమర్శల ద్వారా, చట్ట సభల ద్వారా , ఒక రాజకీయమైన ప్రశాంత వాతావరణం ద్వారా సమస్యల పరిష్కారం వస్తుంది తప్ప, మరోటికాదు. ఈ మాటలు చాలా మంది అంగీకరించకపోవచ్చు. రాస్తా రోకోలు గాని, బంద్‌లు గాని, ఆమరణ నిరాహార దీక్షలు గాని ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారానికి దారి తీయవు అధ్యక్షా.

అందుచేత గాంధీ గారు స్వాతంత్ర్య పోరాట కాలంలో పరాయి పాలన మీద పోరాటం చేశారు. అప్పుడు కూడా ఆయన ఆత్మ క్షాళన కోసం ఆయన పోరాటం చేశారు. ఎప్పుడూ కూడా తన స్వార్థం కోసం పోరాటం చేయలేదు. .సభలో సందర్భం వచ్చింది కాబట్టి ఈ విషయాన్ని చెబుతున్నాను. సభలో ఎలాగూ ఏ చర్చ జరగలేదు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓట్లు, చట్ట సభలు వున్నది చర్చల కోసమే. ప్రశాంత వాతావరణంలో సమస్యల పరిష్కారం కోసం, మనం తీవ్రమైనటువంటి ఔషధాన్ని ప్రతి అంశానికీ తీసుకు వచ్చినట్లైతే ప్రజాస్వామ్యం పల్చబడిపోతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్నది అదే. కాబట్టి

ప్రశాంత వాతావరణంలో సమగ్రమైన చర్చలు, ఆరోగ్యకరమైన పరిష్కారాలూ, సుహృద్భావ వాతావరణంలో మనందరం కూడా పార్టీ విభేదాలు విస్మరించి మౌలికమైన సమస్యల పరిష్కారాన్ని కనుక్కోవటం కొరకు ప్రయత్నం చేయాలి. దానికి మనం ప్రయత్నం చేయలేకపోతే పరిస్థితులు అదుపుతప్పుతాయి. కాబట్టి, నేను సగౌరవంగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాఘవులు గారిని ఈ రోజు దీక్ష విరమించమనే కాదు, అసలు మనం సమస్యల పరిష్కారానికి ఎలాంటి పద్ధతులను ప్రవేశపెట్టాలి? ఏ పద్ధతులను ఆచరించాలి? సమాజంలో అన్ని వర్గాలకూ ఎలా ఆదర్శం కావాలన్నది ఈ పార్టీ నుంచి, ఈ సభ నుంచి ప్రారంభం కావాలని కోరుతున్నాను. నాకు మాట్లాడే అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వంగా గీత (పిఠాపురం): ధన్యవాదాలు అధ్యక్షా! ఎస్.టి, ఎస్.సి. లకు సంబంధించిన అనేక అంశాలపై సుమారుగా 50 అంశాల మీద పెద్దలు రాఘవులు గారు నిరాహార దీక్షను చేస్తున్నారు. ప్రభుత్వం వారు చేస్తున్న దీక్షకు స్పందించింది కాబట్టి వారి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా దీక్షను విరమించాలని మా పార్టీ నాయకులు చిరంజీవి గారి తరపునా, నా తరపునా మీ ద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

అంతేగాకుండా నేను ఒక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. ఎస్.సి,ఎస్.టి. లకు సంబంధించి, బలహీన వర్గాలకు సంబంధించి ప్రభుత్వం అనేకరకాలుగా చేస్తున్న కృషిని గురించి ముఖ్యమంత్రి గారు యిప్పుడే వివరించారు. అనేక కార్పొరేషన్స్ ద్వారా, అనేక పథకాల ద్వారా, కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నప్పటికీ అందులో కొన్ని లోపాలు జరుగుతున్నాయి. ఎస్.సి, ఎస్.టి.లకు యిచ్చే సబ్సిడీ రిలీజ్ చేయడంలో చాలా జాప్యం జరుగుతోంది. దాని మూలంగా లబ్ధిదారులు సరైన సమయంలో లబ్ధి దొరకకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

ఈ సందర్భంగా ఒక విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. చాలా సంవత్సరాలుగా ప్రభుత్వం ల్యాండు అక్విజిషన్ చేయకపోవడం మూలంగా అనేక మంది ఎస్.సి.లు ఇళ్ల స్థలాలు లేక చాలా ఇబ్బందిపడుతున్నారు. ఏగ్రామంలో, ఎక్కడకు వెళ్లినా కూడా ప్రభుత్వ భూములు లేవనే పరిస్థితి వుంది. అలాంటి పరిస్థితిలో ప్రభుత్వం భూములను కొని గ్రామాలలో పేదలకు ఇళ్ల పట్టాలను యివ్వాల్సిన అవసరం వుంది. అయితే ప్రభుత్వం ల్యాండు అక్విజిషన్‌కు డబ్బు కట్టకపోవడం మూలంగా వారికి ఇళ్ల స్థలాలను యివ్వడం జరగడం లేదు. దానితో ఇళ్ల స్థలాలు లేక ఎస్.సి, ఎస్.టిలు చాలా యిబ్బందులు పడుతున్నారు.

చివరగా ఎస్.సి, ఎస్.టి, మహిళా కమిషన్స్‌కు ఛైర్మన్లను నియమించడంలో యిన్ని సంవత్సరాలు టైం తీసుకోవలసిన అవసరం లేదు. ఇంతమంది చేత డిమాండ్సు పెట్టించుకోవలసిన అవసరం లేదు. కమీషన్సుకు ఛైర్మన్లు వుంటే సమస్యల పరిష్కారానికి వారికి అవకాశం వుండేది కాబట్టి, తక్షణం ప్రభుత్వం ఈ సమస్యలపై దృష్టి పెట్టి అమలులో ఇబ్బందులు లేకుండా చూడాలి. ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు ఎవరైతే వున్నారో వారందరికీ న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.11.50

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డిః డీటెయిల్స్‌లోకి పోదలుచుకోలేదు. దీనిపై ఖచ్చితంగా డిమాండ్స్‌లో మాట్లాడవలసిన అవసరం వుంది. కానీ మేము యస్సీ, యస్టీల పట్ల ఏ విధంగా కమిటెడ్‌గా వున్నామో, ఎంత కమిటెడ్‌గా వున్నామో ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారికి ఒకసారి చెప్పాలి. 1999-2000 సంవత్సరంలో యస్సీ సబ్‌ప్లాన్‌లో అప్పటి ప్రభుత్వం ఖర్చు పెట్టింది 3.45 శాతం, 2000-2001లో యస్సీ సబ్‌ప్లాన్‌లో ఖర్చు పెట్టింది 4.18 శాతం, 2001-2002లో యస్సీ సబ్‌ప్లాన్‌లో ఖర్చు పెట్టింది 2.7 శాతం . ఏదైతే 16.23 శాతం వుందో దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఖర్చు పెట్టకపోయినా, 2007-08లో మేము ఖర్చు పెట్టింది 14.1 శాతం, 2008-09లో 11.63 శాతం, 2009-10లో 9.75 శాతం, ఈ సంవత్సరం అంటే 2010-2011లో 12.26 శాతం . అది మా కమిట్‌మెంట్. దీన్ని 16.23 శాతానికి తీసుకపోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాం . డిమాండ్స్ వచ్చినపుడు వీటిపై ఖచ్చితంగా మాట్లాడుదాం . ఎవరి కమిట్‌మెంట్ ఎంత వుందో చెప్పడానికి ఖచ్చితంగా మాట్లాడుదాం . ఇంకొక కమిట్‌మెంట్ కూడా మాకుంది. మేము ప్రజలకు సమాధానం ఎందుకు చెప్పుకోవలసిన అవసరం వుందంటే – 67 యస్సీ యస్టీ సీట్లలో కాంగ్రెస్ పార్టీ 48 సీట్లను గెలుచుకుంది. మా కమిట్‌మెంట్ ఇది. మా లెజిస్లేటర్స్ వున్నారు, యస్సీ యస్టీలకు చేయవలసిన పనులను చేయాలని వాళ్లు ప్రభుత్వంపై నిరంతరమూ, ప్రతి క్షణం ఒత్తిడి పెడుతున్నారు. వాళ్ల మాటలను ఆలకించి ఈ ప్రభుత్వం ఖచ్చితంగా చేస్తుందని మరొకసారి తెలియజేస్తూ, మీరు ఏదైతే ఇచ్చారో వాటి అన్నింటినీ కూడా పరిశీలన చేసి, మీరు ఇచ్చారనే ఉద్దేశ్యం కాదు, అవన్నీ చేయడమన్నది మా కాంగ్రెస్ పార్టీ యొక్క కమిట్‌మెంట్ అని తెలియజేస్తూ, రాఘవులు గారు తన దీక్షను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు వేరే సబ్జెక్టుకు పోతే బాగుంటుంది.

(ఈదశలో టిడిపి కి చెందిన సభ్యులు డా.పి.వి.రత్నయ్య పోడియం వద్దకు వచ్చి యస్సీ, యస్టీలకు ప్రభుత్వం ఏమీ చేయడం లేదంటూ మాట్లాడసాగారు.)

MR. DEPUTY SPEAKER: You can not run your own Assembly like this. Please, ask the Member to withdraw from here. మీరు వెళ్లి కూర్చోండి. Please, go back to your seats. చర్చ జరపాలనే కోరుతున్నామండీ . Please, go back to your seats. Please, call back your Member. We can not run the House like this. ఇది ప్రాపర్ కాదండీ. This is not proper.

(గౌరవ ఉప సభాపతి సూచన మేరకు – టిడిపి కి చెందిన శ్రీ డి. నరేంద్ర కుమార్ తదితరులు వచ్చి .. పోడియం దగ్గర వున్న డా.పి.వి.రత్నయ్యను వెనక్కి తీసుకెళ్లారు. )

శ్రీ పితాని సత్యనారాయణః అధ్యక్షా, రాఘవులు గారు తన దీక్షను విరమించాలని ప్రతిపక్ష నాయకులు సూచించారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా రాఘవులు గారు తన దీక్షను విరమించాలని ప్రత్యేకంగా కోరారు. వాళ్లందరి కోరికను మన్నించాలని సభలో గానీ లేదా బయట వున్న వారి ప్రతినిధులను కోరుతూ, రాఘవులు గారు తన దీక్షను విరమించుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

(ఈ దశలో సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు. )

MR. DEPUTY SPEAKER: Let us close the subject. Let us move on to the Demands.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (మైకు లేకుండా): సియం గారు తెలుగుదేశం పార్టీ పేరు తీసుకున్నారు, రాజకీయం చేశారు. మేము మాట్లాడుతాం, మాకు ఒక నిముషం అవకాశం ఇవ్వండి సార్.

(సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి .... తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని పదే పదే అభ్యర్థించారు.)

MR. DEPUTY SPEAKER: Leave it at that. It unnecessarily leads to complications. Please, sit down. Rangareddy garu, it is very unfair. I have accommodated every request of yours. మీరు దయచేసి ఈ విధంగా పదే పదే అడుగొద్దు. Please, sit down.

(ఈ దశలో టిడిపి సభ్యులు జెయలిసి వేయాలి, భూసేకరణ, భూకేటాయింపులపై జెయలిసి వేయాలి అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చి పదేపదే గట్టిగా నినాదాలు చేయసాగారు.)

On your demand for JLC, I will ask the Minister for Major Industries to give reply on behalf of the government. రాఘవులు గారికి సంబంధించిన విషయంపై ... I will treat it closed. గౌరవ సభ్యులందరూ చెప్పిందేమంటే .. Fast end చేయమని రాఘవులు గారిని అప్పీల్ చేద్దామన్నారు. ఆ విధంగా అందరూ కోరారు కాబట్టి ఆ సబ్జెక్టును క్లోజ్ చేశాం . మీకు భూముల కేటాయింపులు, సెజ్‌లపై స్టేట్‌మెంట్ వద్దా?

## 2011-2012 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

MR.DEPUTY SPEAKER: Now we will move the Demands.

SRI M.MAHEEDHAR REDDY: (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT) Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 5079,74,36,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development".

SRI K.JANA REDDY: (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL WATER SUPPPLY) Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 4168,23,38,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj".

SRI ANAM RAMA NARAYANA REDDY : (MINISTER FOR RURAL DEVELOPMENT AND NREGS): Sir, with your permission, I beg to move:

"That the Government be granted a sum not excepeding Rs. 4033,20,85,000/- under Demand No.XXXII (32) – Rural Development".

## కోత తీర్మానాలు

(అనుబంధం -2)

MR.DEPUTY SPEAKER: All the demands are moved. Now, the Cut Motions from 526 to 689 are deemed to have been moved.

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

ఆ అంశంపై మంత్రిగారిని స్పందించమని కోరాను కదండీ! మీరు ఓపిక పట్టండి . ఈ అంశంపై రిప్లై ఇవ్వమని నేను మేజర్ ఇండస్ట్రీస్ మంత్రి గారిని కోరాను.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు ... వేయాలి వేయాలి జెయలోసి వేయాలి .. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేయసాగారు.)

SMT.J. GEETHA REDDY (Minister for Major Industries): I appeal to the Members that I will read a statement.

చర్చ జరిగిన తర్వాత అప్పుడు చూద్దాం జెయలోసి అవసరం వుందా, హౌస్ కమిటీ అవసరం వుందా అనే విషయాన్ని . చర్చ జరగకుండానే ఈ విధంగా చేస్తే ఎలా? స్టేట్‌మెంట్ చేస్తాం, చర్చ జరగనీయండి. I am reading the Statement now Sir.

## ప్రభుత్వ ప్రకటన

### ఐ.టి. మరియు సెజ్‌లకు భూకేటాయింపుల గురించి

As per the NASSCOM-McKinsey Report of 2005, regarding potential for IT&ITES growth in Andhra Pradesh, an estimated additional work force of about 10 lakh persons was required during the period 2005 - 2010 in the IT & ITES sector. The Government of A.P. taking advantage of reputation it had built as an IT destination, decided to expand exponentially in creation of employment in IT & ITES sector by encouraging the building of the required infrastructure like IT space, communication and supporting infrastructure. It was decided to create the required number of IT Parks and IT & ITES SEZs in upcoming areas of Cyberabad and near the International Airport, as the areas of Gachibowli and Madhapur were already getting saturated.

M/s. Brahmani Infratech Private Limited came forward to establish a large IT Park/SEZ and the associates were M/s. Nava Bharat Group and M/s. Zelan Construction, Malaysia. The APIIC in their communication dated 30-01-2006, opined that M/s. Brahmani Infratech Private Limited be allotted 250 acres. The proposal was considered and recommended by CCITI (Consultative Committee on IT Industry) in the meeting held on 2.2.2006.

The Council of Ministers at their meeting held on 7th July, 2006 approved the proposal. IT&C Dept entered into Memorandum of Understanding (MoU) with M/s. Brahmani Infratech Private Limited on 12.7.2006 for allotment of 250 acres of land at a cost of Rs.20.00 lakhs per acre. 150 acres for IT/ITES SEZ and 100 acres was earmarked for creation of social infrastructure.

As per the terms of MoU, M/s. Brahmani Infratech Private Limited had to construct an area of 45 lakhs Sq. ft of IT/ITES space over a period of 5 years and create employment of 45,000 professionals. The land was handed over by APIIC to M/s. Brahmani Infratech Private Limited, on 13.7.2006 after payment of sale consideration of Rs.50.00 crores @ Rs.20.00 lakhs per acre by the Company.

**The Ministry of Commerce, Government of India, accorded the status of IT/ITES SEZ to an extent of 150 acres on 25.10.2006 in terms of SEZ Act 2005.**

**Later, as per the request of M/s. Brahmani Infratech Private Limited, IT&C Department accepted their proposal for induction of M/s. Mantri Developers, as an associate, in place of M/s. Zelan Constructions as per Clause 2.1 of the MoU, dt: 12.7.2006. Such change was permitted with the prior approval of Government.**

**Noticing that M/s. Brahmani Infratech Private Limited has not achieved any progress in implementation of the project, APIIC had issued notices under Clause 2.15 of MoU on 14.7.2008, 6.8.2008 and 9.2.2010 for non-fulfillment of the conditions of MoU. The Government in IT&C Department has also issued notices on 23.6.2010, 18.8.2010 and 22.2.2011. In response to the notices issued by the Government, M/s. Brahmani Infratech Private Limited have given representation explaining the reasons for delay in implementation of the project.**

**The Government is in the process of reviewing the case and will take necessary action for non-fulfillment of the terms and conditions of MoU, by M/s. Brahmani Infratech Private Limited.**

MR.DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. on Wednesday.

**(The House then adjourned at 12.00 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 23rd, March, 2011).**